# మెరిగలు

-ఎలికట్టె శంకర్‌రావు

సూర్యుని తీవ్రత తగ్గింది.

ఎరుపుదనం పలుచబారుతున్నది.

సాయంత్రం ఐదు గంటల ప్రాంతం.

నల్లగొండ పట్టణం ఊరిబయట సర్కారు భూమిలో ఎర్రజెండాల హడావుడి. పుట్ట పగిలినట్టుగా జనం. చుట్టుపక్కల ఊర్ల నుంచి... పట్టణంలోని పేదలు... చేతిలో ఎర్రజెండాలు... భూ ఆక్రమణ చేస్తుండ్రు.

మగవాళ్ళు, ఆడవాళ్ళు. కొంతమంది మహిళల సంకలో పసిబిడ్డలు. బుర్కాలు వేసుకున్న మహిళలు. ముసలోళ్ళు. కొద్దిగా జాగా చూసుకుని జెండా పాతుతుండ్రు.

కొందరు యువకులు వెంట తెచ్చుకున్న వెదురు బొంగులు పాత్తుండ్రు. వాటి మీద వారుకు బస్తాలు కప్పుతుండ్రు. అంతా అరగంట. ఐదెకరాల సర్కారు భూమిలో వంద గజాలకో జెండా, గుడిసె వెలిసినయ్.

జెండాలు పాత్తున్న వారి కండ్లల్లో కోటి ఆశలు. ప్రపంచాన్ని జయించిన ఆనందం.

ఆ జెండాల నడుమ ఎర్ర అంగీలు వేసుకున్న నాయకులు. మెడలో ఎర్ర కండువాలు. ఉద్రేక పూరితమైన అరుపులు. ఆజ్ఞలు. నాయకుల ముందస్తు సూచనల ప్రకారం కొంతమంది నెత్తిన మూటలు పెట్టుకుని వచ్చిండ్రు. మూటల్లో గిన్నెలు, తపేలాలు... వంట సామగ్రి.

అక్కడక్కడ పొయ్యి రాజేస్తున్నవారు. ఒక జాతర వాతావరణం. ఇంత జాగ, గూడు దొరికిందన్న ఆనందం. ఒక విజయం.

'కామ్రేడ్స్, ఈ సర్కారు మనలను పట్టించుకోదు. పేదల గురించి ఆలోచించదు. ఎవరో వొచ్చి ఏదో ఇస్తారని కాదు. మనమే పోరాడి సాధించుకోవాలి. సాధించుకుందాము.'

జిల్లా నాయకుడి ఉపన్యాసం మొదలైంది. ఏయే ప్రభుత్వం ఎట్టా పేదలను దగా చేసింది గుక్కతిప్పుకోకుండా చెపుతుండు. ఆ నాయకుని వెంట రెండవ స్థాయి నాయకులు. ఆ తర్వాత వారి ఉపన్యాసాలు.

నాయకుల ఉపన్యాసాలు పొల్లుపోకుండా వింటున్న మీడియా. క్లిక్‌మంటున్న కెమెరాలు. ఆగకుండా అన్ని దిక్కుల్లా చూస్తున్న వీడియో కెమెరాలు.

జెండాల రెపరెపల్లో ఉప్పొంగుతున్న విజయగర్వం.

తాటిచెట్ల చాటుకు పోయిన సూర్యుడు కనపడకుండా జారిండు.

పలుచని చీకటి కమ్ముకున్నది. మెల్లమెల్లగా చిక్కగైతున్నది. ఆ చీకట్లో అక్కడక్కడ దివిటీలోలిగ వెలుగుతున్న గుడిసెల ముందు పొయ్యిలు.

❖ ❖ ❖

ఇంత ఉడకబెట్టుకుని కొంతమంది నాలుగు ముద్దలు మింగిండ్రు. నాయకుల ఆలోచన ప్రకారం ఆక్రమించుకున్న జాగలకు సర్కారు పట్టాలిచ్చే దాంక కదిలేది లేదు. అల్లాంటి ఏర్పాట్లతో వచ్చిండ్రు చాలామంది పేదలు. అప్పటికే పిల్లాపాపను పడుకోబెట్టిండ్రు మహిళలు. గుంపులు గుంపులుగా చేరి భూ పోరాటం గురించి... ఆక్రమణల గురించి ముచ్చట్లు పెడుతుండ్రు.

ఒకచోట గుంపుగా కూసున్న నాయకులు సెల్ ఫోన్లతో బిజీగా ఉండ్రు.

ఇంతలో కామ్రేడ్ రామనర్సు సెల్లు రింగయ్యింది. ఆ కాల్ పత్రిక ఫొటోగ్రాఫర్‌ది.

'ఆ అన్నా' చెప్పమన్నట్టుగా రామనర్సు గొంతు.

అటునుంచి ఏదో సమాచారం.

'అట్లనా. ఇప్పుడు అన్నతో చెపుత. మీరైతే రారి. మనోళ్ళకు కూడా చెప్పు. ముఖ్యంగా ఫొటోగ్రాఫర్లకు.' రామనర్సు ఫోన్ పెట్టిండు. పక్కనే ఉన్న జిల్లా నాయకుడు, ఒకప్పటి చట్టసభ సభ్యునికి చెప్పిండు.

'అన్నా పోలీసోల్లు వస్తుండ్రంట. డిఎస్‌పి బలగంతో వొస్తుండంట. గుడిసెలు ఖాళీ చేపిస్తరంట.' రామనర్సు మొకమ్మీద నవ్వు చెదరకుంట చెప్పిండు.

జిల్లా నాయకుడు విని తలూపిండు.

'మనం ఊహించిందే. మీరేం భయపడకండి. వాళ్ళ పని వాళ్ళు చేసుకుంటరు' అన్నడు.

వార్త నిముషాల్లో పాకిపోయింది. ముచ్చెట్లు ఆగిపోయినయ్. ఎవరి గుడిసె కాడ వారు. ఆందోళన, భయం, మొండి ధైర్యంతో నిలబడ్డరు.

రామనర్సు ఫోన్ ఆన్ చేసిండు.

'ఆ అన్నా బయలు దేరిండ్రా. ఓకె ఓకె. నేను ఇక్కన్నే ఉన్న. చూసుకోరాదు. అదిరిపోవాలె'.

ఇంతకు ముందు ఫొటోగ్రాఫర్‌కు చెప్పిండు. అదే చిరునవ్వు.

పది పదిహేను నిముషాల్లో పోలీసు వాహనాలు వస్తున్న చప్పుడు. దూరం నుంచే వాహనాల వెలుగులు. వాహనాలు పేదలు ఆక్రమించుకున్న భూమి నడుమ కొచ్చి ఆగినయ్. డిఎస్‌పి జీపు దిగిండు. చుట్టూ పోలీసు సిబ్బంది. చేతిలో ఆయుధాలు, లాఠీలు. ఆజ్ఞ కోసం ఎదురు చూస్తున్నట్లుగా తయారుగా ఉండ్రు. ఏ క్షణంలోనైనా కార్యరంగంలోకి దిగడానికి సిద్ధమన్నట్లుగా నిలబడ్డరు.

జిల్లా నాయకుడు డిఎస్‌పి దగ్గరకు పోయిండు.

## స్నేహం!

**ఆ**ద్యంతాలు లేనిదీ
తేనెకన్నా తీయనిదీ
జనన మరణాలు లేనిదీ
స్వార్థానికి చిక్కనిదీ
హిమనగము కన్నా ఎత్తైనదీ
క్షీరమంత స్వచ్ఛమైనదీ
పన్నగముకన్నా పవరైనదీ
ఆయుధముకన్నా బలమైనదీ
మంచుకన్నా చల్లనిదీ
మల్లెలంత తెల్లనిదీ
మరుజన్మ లేనిదీ
మేరు పర్వతమంత గొప్పదీ
ఆకాశ హర్మ్యాలు నిర్మించేదీ
సదా మంచినే వాంఛించేదీ
దైవాన్ని తలపింపచేసేదీ
ప్రకృతిని సైతం పరవశింప చేసేదీ
పగా ప్రతీకారాలు లేనిదీ
ప్రేమకు మాత్రమే దక్కేదీ
స్వార్థావేశాలను చవిచూడనిదీ
ఈర్ష్యాసూయలకు తావులేనిదీ
ఆ సర్వాంతర్యామి సదా ఈ సృష్టికి
ఒసంగిన గొప్ప వరమూ స్నేహమే
నాకు సైతం మోహమైనదీ
ఈ స్నేహమే!

**-దోసపాటి సత్యనారాయణ**

పలకరింపుగా నవ్వు.

'మీరు ఖాళీ చేయాలి. గుడిసెలు వేసుకోవడం అక్రమం. ఇది సర్కారు భూమి. సహకరించి ఖాళీచేసి వెళ్ళిపోండి. లేకుంటే ఖాళీ చేయించాల్సి వస్తది.' డిఎస్‌పి జిల్లా నాయకుడిని ఉద్దేశించి అన్నాడు. ఆ మాటలో కరుకుదనం ఉంది.

జిల్లా నాయకుడు ఒక్కసారిగా ఆవేశానికి లోనయ్యిండు.

'డిఎస్‌పి గారూ, సర్కారు తొత్తులోలిగా మాట్లాడు తుండ్రు. పేదలు గుడిసెలు వేసుకుండ్రు. వాళ్ళకు ఉండటానికి గుడిసె లేదు. చేసుకోవడానికి భూము ల్లేవు. సర్కారు పట్టించుకోదు. ఏం చేయమంటరు' జిల్లా నాయకుడి ఉద్రేకం.

'సార్ అవన్నీ మాకు తెలియదు. కలెక్టర్ ఆర్డర్. మీరు ఖాళీ చేయాలి. లేకుంటే ఖాళీ చేయిస్తం.' చెప్పాల్సింది అయిపోయినట్టుగా చెప్పిండు డిఎస్‌పి.

సర్కారు డౌన్ డౌన్.

పోలీసు దౌర్జన్యం నశించాలి.

ఒక్కసారిగా కేకలు. ఉద్రిక్త పరిస్థితి.

ఈ తతంగాన్నంతా మీడియా కవర్ చేస్తూనే ఉంది.

డిఎస్‌పి జిల్లా నాయకుడిని అరెస్టు చేస్తున్నట్టుగా ప్రకటించిండు. అరెస్టు చేయడానికి ముందుకుపోతే ఆ నాయకుడు నినాదాలతో ఎదురు తిరిగిండు.

ఒక్కసారిగా పోలీసు సిబ్బందిలో కదలికలు. ఆ నాయకుడిని ఎత్తి జీపుల కూసబెట్టిండ్రు. డిఎస్‌పి ఆజ్ఞ ప్రకారం పోలీసు సిబ్బంది గుడిసెవాసుల మీద లాఠీలు లేపిండ్రు.

అక్కడే ఉన్న రెండవ స్థాయి నాయకుల అరెస్టులు మొదలైనయ్.

రామనర్సు ఇతర నాయకుల కంటె ముందు కొచ్చిండు. ఎర్రని టీ షర్టును సరిచేసుకుండు. జుట్టు సరిచేసుకుండు.

పోలీస్ జులుం డౌన్ డౌన్. నినదించిండు. పిడికిలి బిగించి కెమెరాల దిక్కు చూసిండు.

కెమెరాలు ఆగకుండా క్లిక్ క్లిక్ మంటున్నయ్.

ఇద్దరు ముగ్గురు కానిస్టేబుళ్ళు రామనర్సును పట్టుకుండ్రు. జీపు ఎక్కించబోతే సహకరించలే. మొండి కేసిండు. పోలీసులు కాళ్ళు చేతులు పట్టి బలవంతంగా లేపిండ్రు.

క్లిక్... క్లిక్...

రామనర్సు మొకంలో చెదరని నవ్వు. నాలుగడుగులు వేసింతర్వాత పోలీసుల చేతుల నుంచి దిగిండు. నడుస్తూ జీపెక్కిండు. ఇక పోలీసులు విరుచుకుపడ్డరు. కేకలు, పెడబొబ్బలు... లాఠీలు విరుగుతున్న చప్పుడు.

అరెస్టైతున్నోళ్ళు. అందకుండా ఉరుకుతున్నోళ్ళు.

అరగంటలో కుప్పకూలిన గుడిసెలు. చిందిన పేదల రక్తం. కార్యాలయాల వైపు పరుగులు తీస్తున్న కెమెరాలు.

పోలీసు జీపులు పట్టణం వైపు కదిలినయ్.

రామనర్సు మొకంలో వెలుగు. ఏదో తృప్తి.

❖ ❖ ❖

ఉదయం పది గంటలు. పార్టీ కార్యాలయం. గీత కార్మిక సంఘం గదిలో కూసుండు రామనర్సు. ఒక ఏడాదిగా ఆ సంఘ బాధ్యతలు చూస్తుండు ఆయన.

మల్లెపూవసుంటి తెల్లని బట్టలు. మంచిగ గంజి పెట్టి ఇస్త్రీ చేసిన అంగి. కడగ్గా, తాజాగా ఉంది. ఎదురుగా టేబుల్ మీద ఆరోజు దినపత్రికలు. ఒక్కొక్క పత్రిక తిరగేస్తుండు. అన్ని జిల్లా పత్రికల్లో మొదటి పేజీ వార్త. అద్భుతమైన కవరేజీ ఇచ్చింద్రు. ఒక్కొక్క ఫొటో చూసుకుంటుండు. తనను అరెస్టు చేస్తున్న దృశ్యాలు. జిల్లా నాయకుడి ఫొటోల కంటే మెరుగ్గా. అంతా మీడియా మహిమ. ఫొటోగ్రాఫర్ల స్నేహం. కొద్దిగా ఉడకపోతకు గంజి అంగి వీపుకు అంటుకున్నట్లుగా అనిపించింది.

'ఏ బాబూ' రామనర్సు కేకేసిండు.

బయట నిలబడ్డ ఆఫీస్‌బోయ్ పరుగెత్తుకుంటూ వచ్చిండు. 'యాడ ఉన్నవ్‌రా. ఆ ఫ్యాన్ కట్కెయ్'.

ఆఫీస్‌బోయ్ ఫ్యాన్ వేసి ఓ గ్లాసు మంచినీళ్ళు టేబుల్ మీద పెట్టిండు.

రామనర్సు కాళ్ళు బార్లా సాపి సన్నటి అద్దాల నుంచి దినపత్రికలు చూస్తుండు. పెదవుల మీద ఆనందం. రాత్రి గుడిసెలు వేయడం, పీకేయడం మరోసారి యాదికొచ్చింది. తాము అరెస్టయ్యింది యాది కొచ్చింది. ఆ దృశ్యాలు చూస్తుండు. రాత్రి పోలీసులు స్టేషన్ తీసుకుపోయింద్రు. జిల్లా నాయకుని మీద, పోలీసులకు ఎదురు తిరిగిన కార్యకర్తల మీద కేసులు బుక్ చేస్తామని పట్టుబట్టింద్రు. అరెస్టుకు సహకరించిన తనమీద, తనసుంటి ఇతర వృత్తి సంఘ నాయకుల మీద కేసులు బుక్ చేయలేదు. తాము అరెస్టులకు సహకరించామని వారి విశ్వాసం.

జిల్లా నాయకుడిని ఇంకో అరగంటలో కోర్టుకు హాజరుపరుస్తరు. తనను తన మిత్రులను రాత్రే వ్యక్తిగత పూచీకత్తు మీద వదిలేసింద్రు.

రామనర్సు సన్నగా నవ్వుకుండు. తను అంతా అనుకున్న ప్రకారమే నడుస్తుండు. తను అనుకున్నది అనుకున్నట్లు అయితే ఇంకో ఐదారేండ్లలో మండలి సభ్యుడు కావడం ఖాయం. అది తన లక్ష్యం కూడా.

రామనర్సు గది ముందు అలికిడి.

'ఎవర్రా బాబూ!' రామనర్సు కేకేసిండు.

ఆఫీస్‌బోయ్ లోపలికొచ్చి భయంగా చెప్పిండు.

'కట్టంగూరు గౌండ్లోల్లంట. తమరితో మాట్లాడతరంట.'

రామనర్సు చిరాకును నవ్వు మధ్యన దాసుకుండు. పత్రికల దిక్కు చూస్తూ 'ఒక పది నిముషాలు ఆగమను' చెప్పిండు.

రామనర్సుకు కడుపు నిండినట్టుగా ఉంది మీడియా కవరేజీ చూస్తుంటే. మధ్యలో తన ఫోటోలు. ఎర్ర టీ షర్ట్, మెడలో కండువా, చెదరని క్రాపు, తగ్గని నవ్వు, సుతారంగా ఎత్తుకుపోతున్న పోలీసులు, తను సహకరిస్తున్న తీరు... వావ్... జిల్లా నాయకుని

## పరిమళం లేని కుసుమాలు

గుళ్ళలో పూజలు / చర్చిల్లో ప్రార్థనలు
మసీదులో నమాజులు
ఎన్ని చేసినా లాభమేమి
మనసులో భక్తిప్రపత్తులు లేనపుడు!

దానాలు ధర్మాలు / భూరిగా విరాళాలు
అన్నార్తులకు భోజనాలు
ఎన్ని చేసినా లాభమేమి
ఎదలో మానవత్వం లేనపుడు!

కళ్ళలో జాలి / మాటల్లో మంచితనం
చేతల్లో ఉదారత్వం
ఎన్ని చూపినా లాభమేమి
గుండెలో నిజమైన ప్రేమ లేనపుడు!

అంతులేని ఐశ్వర్యం
ఎనలేని విలాసాలు
మింటినంటు భవనాలు
ఎన్ని ఉన్నా లాభమేమి
పంచుకునే మనిషి లేనపుడు!

-కె. సురేందర్‌రావు

ఫొటోలు కూడా అన్ని ఇవ్వలేదు. ఒక వృత్తి సంఘ నాయకునికి ఎందుకో ఇంత ప్రాధాన్యత?

మళ్ళీ నవ్వు. అంతా మాయ. స్నేహం. పరిచయం. వ్యాపారం. కవరేజీ.

తనకు కరెక్టుగా తెలుసు మీడియా నాడి. అందుకే ఇంత పాపులారిటీ సంపాయించగలుగుతున్నడు. నిజానికి చెప్పాలంటే ప్రతిరోజూ తన ఫొటో రావాల్సిందే పత్రికల్లో. రాకుంటే తనకు తోచదు కూడా. పత్రికా ప్రకటనలు. కలెక్టరుకు వినతిపత్రం. జిల్లాకు వచ్చిన మంత్రులకు వినతిపత్రం... గమ్మత్తు... కేంద్ర మంత్రి కంటే తానే ఫొటోలో బాగా కనిపిస్తడు. అసలు వినతిపత్రం తాను ఇస్తుండా, లేక మంత్రే తనకిస్తుండా. వార్త చదవకుంటే మామూలు పాఠకునికి కూడా అర్థంకాదు.

అంతా తన ఫోటోగ్రాఫర్ మిత్రుని చలువ. కనీసం ఫోన్ చేసి కృతజ్ఞతలు చెప్పడం మర్యాద కదూ.

ఫోన్ కలిపిండు రామనర్సు.

'ఆ అన్నా థ్యాంక్సన్నా. భూ పోరాటం జోరుగా జరిగింది. సక్సెస్... ఆ ఏదోలే అన్నా మీ దయ...యే నువ్వడిగితే కాదంటానే... ఇయ్యాల సాయంత్రం ఫ్రీ. నిన్నంటే మనం కార్యక్రమం పెట్టుకుంటిమి. మనోళ్ళను కూడా పిలువు. మంచిదన్నా ఉంట.'

రామనర్సు తృప్తిగా మాట్లాడిండు. ఆ మాత్రం మీడియా స్నేహం అవసరం... లేకుంటే స్థానిక ప్రజా ప్రతినిధి అయిన తనను అంత హైలైట్ చేస్తారు. వాళ్ళకు మర్యాద చేయడమంటే మరింత లాభమే.

రామనర్సు గాలిలో తేలిపోతుండు. భవిష్యత్ కలలు కంటుండు. ఆఫీస్ బోయ్ పిలుపుకు కండ్లు తెర్సిండు రామనర్సు.

'ఏందిరా?'

'వాళ్ళే కట్టంగూరోల్లు, ఏదో మాట్లాడతరంట'

'రమ్మను'

రెండు నిముషాల్లో ముగ్గురు మనుషులు లోపలికొచ్చిండ్రు. వాళ్ళు గీత కార్మికులు. అందులో ఒకతను దాదాపు అరవై ఏండ్లున్న పెద్దమనిషి.

'ఏందిరా చంద్రయ్యా' రామనర్సు అడిగిండు పెద్దమనిషిని.

'అయ్యా... అదే మావోని ముచ్చట... ఆడు చెట్టు మీది నుంచి పడి సచ్చె... యాడాది కావొస్తుండె. అతీ గతీ లేదాయె. ఇయ్యాల రమ్మంటిరని...'

పెద్దమనిషి నిలబడే చెప్పిండు. కొడుకు యాదికొచ్చి కండ్లల్లో నీళ్ళు తిరిగినయ్.

'చంద్రయ్యా... నిన్నియ్యాల రమ్మన్న కదూ. మర్సేపోయిన. నిన్న భూ పోరాట కార్యక్రమముండె. పేదలతోని గుడిసెలేయిస్తిమి. పోలీసులు పీకేసిరి. మన కామ్రేడ్లను అరెస్టు చేసిరి. ఇప్పుడు కోర్టుకు తెస్తరంట. నేను పోవాలె. ఆ పని ఉన్నంక ఇంక వేరే ఏం పని పెట్టుకుంటం చెప్పు. నువ్వో రెండు రోజుల్లో కలువ రాదు.' రామనర్సు రెబాన్ అద్దాలు, సెల్లు చేతిలోకి తీసుకుని లేసిండు. ఖద్దరు అంగీ సదురుకుండు.

పెద్దమనిషి మాట పడిపోయినట్లుగా నిలబడ్డడు.

ఆ పక్కన ఇద్దరు ఏదో చెప్పి బోయిండ్రు.

రామనర్సు అందుకుని 'చూస్తుండ్రుగా... కోర్టుకు పోవాలె రొండు మూడు రోజులాగి కలువురి' అని కదిలిండు.

ఆ ఇద్దరు గుడ్లప్పగించి చూసిండ్రు.

రామనర్సు దర్జాగా బయటకు వెళ్ళి కొత్తగా కొన్న మోటార్ సైకిల్ స్టార్ట్ చేసిండు.

❖ ❖ ❖

పదిహేను రోజుల తర్వాత అదే కుర్చీలో కూసుండు రామనర్సు. ఎదురుగా మీడియా మిత్రులు. కొంత మంది పట్టణ కార్యకర్తలు. జోకుల మీద జోకులు. పడీ పడీ నవ్వుతుండు రామనర్సు.

ఎదురుగా రామనర్సు మిత్రుడైన పత్రికా ఫొటో

## అక్షర కుసుమాలు

పూర్వం పిల్లలకై / యాత్రలు, యాగాలు!
సంతాన సాఫల్య / కేంద్రాలు లేవుగా!?
ఐ.ఏ.ఎస్. / మంచి ఉద్యోగమే!
ఇప్పుడది రాజకీయ జోక్యంతో
అయ్యా! ఎస్!!
స్వామీజీ / కాషాయ వస్త్రధారి!
ఆశ్రమమే / కోర్కెలకు రహదారి!
నవ్వినా కన్నీళ్ళే! / ఏడ్చినా కన్నీళ్ళే
కనుదోయి / జీవనదులా?!
మనుష్యులు పుడుతూ / ఏడుస్తారు!
మరణిస్తూ / ఏడిపిస్తారు!!
గోకే కొలదీ దురదే / కుల గజ్జి!
క్యాన్సరు కన్నా
ప్రమాదకారే!?

-ముగడ రామకృష్ణ

గ్రాఫర్ కూడా నవ్వుతుండు. పగలబడి నవ్వుతూ తల పైకెత్తిండు.

ఎదురుగా గోడమీద... రామనర్సు వెనుక గీత కార్మికుల చిత్రాలు. అన్నీ జీవన చిత్రాలు. అందమైన నినాదాలు.

ఫొటోగ్రాఫర్ నవ్వు ఆగిపోయింది. భూ పోరాట దృశ్యాలు కదలాడినయ్. ప్రయోజనాల కొద్దీ... తను ఏదో చేస్తున్నా అప్పుడప్పుడు వేధిస్తున్న అసంతృప్తి. భూ పోరాటంలో దెబ్బలు తిన్నది ఎంతమంది. ఎంతమంది పేదలు గుడిసె ఆశతో వచ్చి ఒళ్ళు హూనం చేసుకుండ్రు. అవన్నీ తను తన కండ్లతో చూసిండు. కాని తన కెమెరా చూడలేకపోయింది. ఏదో అసంతృప్తి.

ఎదురుగా ఖద్దరు బట్టల్లో విలాసంగా కూసోని పడీ పడీ నవ్వుతున్న రామనర్సు... నిజంగా పోరాట యోధుడేనా. ప్రజా నాయకుడా. కనీసం వృత్తి సంఘ నాయకుడా. జనం అదే అనుకుంటుండ్రు. అట్లా అనుకునేలా తాను ఫొటోలు తీస్తుండు. ఆ ఫొటోలు పత్రికలో అచ్చయితున్నయ్. కాని నిజం తనకు తెలుసు కదా. రామనర్సు ఓ కెరీరిస్టు. పేదల నాయకుడు కాదు. పొలిటికల్ బ్రోకర్. మరి తను...

ఆలోచనలను తెంపుతూ ఆఫీస్ బోయ్.

'సార్ కట్టంగూర్ పెద్దమనిషి మిమ్ముల కలుస్త దంట'

'రమ్మను' రామనర్సు గంభీరత తెచ్చుకుండు మొకం మీదికి.

మనసులో ఏదో చికాకు. తను నాయకునిగా ఎదగడానికి కులబలం కావాలె. అది కావాలంటె ఏవో వృత్తి ప్రయోజనాలు అందిస్తమనాలె. సర్కారు మీద పోరాడుతున్నట్లుగా ఉండాలె. కాని అవన్నీ నిజంగా ఇవ్వాలంటె సాధ్యమయ్యేదేనా. కాని ఈ పెద్దమనిషి ఒదలడంలేదే.

పెద్దమనిషి నీరసంగా లోపలికొచ్చిండు. రామనర్సు ఎదురుగా నిలబడి రెండు చేతులా దండం పెట్టిండు.

'ఏంరా చంద్రయ్యా' అదే పలకరింపు.

'ఇంకేముందయ్యా విలగాని ముచ్చటే... సచ్చిపాయె. మాకు ఇంకో దిక్కులేదాయె.' పెద్దమనిషి కండ్లల్లో సుళ్ళు తిరుగుతున్న నీళ్ళు.

రామనర్సు ఆలోచిస్తున్నట్టుగా కుర్చీలో వెనుకకు వాలిండు. ఈ విషయంలో కలెక్టర్‌కు ఇంతకుముందే వినతిపత్రం ఇచ్చిండు. ఆ ఫొటో కూడా పత్రికలో అచ్చైంది. వ్యక్తిగతంగా పోయి తను చెప్పగలడా కలెక్టరుకు. కాని పనులని తనకు తెలవదా. అట్లాగని కాదంటే కులం తన వెనుక ఉంటదా. అది లేకుంట తాను సంఘం నాయకుడు కాగలడా. పార్టీలో బలముంటుందా. భవిష్యత్తు ఉంటుందా. అంటే ఈ పెద్దమనిషిని కాదని పంపలేడు. ఇప్పటికే ఆ మీటింగు ఉంది, ఈ మీటింగు ఉంది రేపు మాపు రమ్మని తిప్పుకుండు. ఇప్పటికి ఏడాది నుంచి తిరుగుతుండు.

వెంటనే ఓ ఆలోచన వచ్చింది రామనర్సుకు.

'అన్నా కలెక్టరున్నాడే.' ఫొటోగ్రాఫర్‌ను అడిగిండు.

'ఉండు' ఫొటోగ్రాఫర్ వెంటనే సమాధానం చెప్పిండు.

'మనమిప్పుడు ఈ పెద్దమనిషిని తీసుకుపోయి కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్నం. న్యాయం చేయాలని అడుగుతున్నం.'

ఫొటోగ్రాఫర్ నుద్దేశించి అన్న ఆ మాటల్లో పెద్దమనిషికి కూడా సమాధానం దొరికింది.

ఫొటోగ్రాఫర్ చేతిలో డిజిటల్ కెమెరా అటూ ఇటూ చూస్తుంది.

ఆ మాటతో లేసిండు ఫొటోగ్రాఫర్.

రామనర్సు పెద్దమనిషిని తీసుకుపోయి కలెక్టర్‌కు వినతిపత్రం ఇచ్చిండు.

ఫొటోగ్రాఫర్ తన పని తాను చేసిండు.

రామనర్సుకు మరోసాని తన ఫొటో పత్రికలో పడబోతున్నందుకు ఆనందంగా ఉంది.

❖ ❖ ❖

మరుసటి రోజు.

రామనర్సు మిత్రుడైన ఫొటోగ్రాఫర్ పనిచేసే దినపత్రికలో ఓ ఫొటో అచ్చయ్యింది.

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్నది కాదు.

రామనర్సు కాళ్లు బార్లా సాపి చేతులు కట్టుకుని భయంగా నిలబడ్డ పెద్దమనిషితోని మాట్లాడుతున్న దృశ్యం.

ఫొటోగ్రాఫర్ అది రామనర్సు కార్యాలయంలో తీసిండు.

ఫొటో కింద నాలుగైదు వాక్యాల రైటప్.

'మెరిగలు' అన్న హెడ్డింగ్.

రామనర్సు తల గిర్రున తిరిగినట్లైంది.

తనను ఎవరో నగ్నంగా ఫొటో తీసిన ఫీలింగ్.

■